క్లుప్తంగా

గ్రూప్- 2లో ఎంపీడీఓగా ఎంపిక


హిమబిందు

భూదాన్‌పోచంపల్లి: ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మొదటి ప్రయత్నంలోనే ఎంపీడీఓ ఉద్యోగం సాధించింది. పోచంపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఫిజికల్‌సైన్స్ టీచర్‌గా పనిచేస్తున్న వాలుగొండ హిమబిందు(41) ఇటీవల విడుదలైన గ్రూప్-1 ఫలితాలలో ఎంపీడీఓ ఉద్యోగాన్ని సాధించింది. సూర్యాపేట పట్టణానికి చెందిన హిమబిందుకు 2011లో నకిరేకల్‌కు చెందిన సిరిపురం వేణుతో వివాహమైంది. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కాగా 6 నెలల క్రితం భర్త అనారోగ్యంతో మృతి చెందారు. 2018లో బదిలీపై పోచంపల్లికి బాలికల ఉన్నత పాఠశాలకు వచ్చారు.

ఏఎస్ఓగా రాగిబావి వాసి


ప్రవీణ్‌రెడ్డి

మోత్కూరు : మండలంలోని రాగిబావి గ్రామానికి చెందిన యొన్నం శ్రీనివాస్‌రెడ్డి, విజయ, లక్ష్మి దంపతుల చిన్న కుమారుడు ప్రవీణ్‌రెడ్డి ఇటీవల ప్రకటించిన గ్రూప్ 2 ఫలితాల్లో 403 మార్కులు సాధించి ఏఎస్ఓగా ఎంపికయ్యాడు. ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్‌గా ఉద్యోగం చేస్తూ గ్రూపు-2లో ర్యాంకు సెక్రెటేరియట్ కార్యాలయంలో ఏఎస్‌వో ఉద్యోగాన్ని సాధించడంపై గ్రామస్తులు అభినందించారు.

బీఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా లింగస్వామి



భువనగిరి /మోటకొండూర్: బహుజన సమాజ్‌వాది పార్టీ జిల్లా అధ్యక్షుడి గా మోటకొండూర్ మండలంలోని నాంచారిపేట గ్రామానికి చెందిన గంధమల్ల లింగస్వామి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. సోమవారం నల్లగొండ జిల్లా నకిరేకల్ మండల కేంద్రంలో జరిగిన ఆ పార్టీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లిలో సోమవారం నవభారత్ అసోసియేషన్ కమిటీ కమిటీ సమావేశాన్ని దనిర్వహించారు. అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొంగరి కిషోర్, సలహాదారులు కైరంకొండ సాగర్, చిలువేరు రాజు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొంగరి వినోద్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా బత్తుల చంద్రశేఖర్, ప్రధానకార్యదర్శిగా వేముల ఏలేందర్, కోశాధికారిగా రచ్చ బాల్‌రాజు, సహాయకార్యదర్శిగా షేక్ షఫీ, కార్యవర్గ సభ్యులుగా నూరెపల్లి రామేశ్వర్, వేముల నరేశ్, షేక్ గౌస్‌పాష, బత్తుల విఘ్నేశ్వర్, కొంగరి ప్రవీణ్, కైరంకొండ నాగరాజు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీని శాలువా కప్పి సన్మానించారు.

దుస్తుల పంపిణీ

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామంలో సోమవారం మాజీ సర్పంచ్ దొడ్డి అలివేలు ఆధ్వర్యంలో దసరా పండుగను పురస్కరించుకుని గ్రామపంచాయతీ సిబ్బందికి నూతన దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధీరావత్ వెంకటేశ్‌నాయక్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

జీపీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శిగా రాము

రామన్నపేట : పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శిగా రామన్నపేటకు చెందిన నకిరేకంటి రాము ఎన్నికయ్యారు. ఇటీవల భువనగిరిలో జరిగిన యూనియన్ జిల్లా మహా సభలో ఎన్నుకున్నట్లు ఆయన సోమవారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకు కృషి చేస్తానని తెలిపారు.

చెక్కుల పంపిణీ

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన బొల్లెపల్లి చంద్రయ్య, బుజిలాపురం గ్రామానికి చెందిన మొగుళ్ల శ్రీనివాస్‌రెడ్డిలకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం.డి.సమీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, నాయకులు పురుగుల నర్సింహ పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

చౌటుప్పల్ : వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు పల్లె శేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పంటలు చేతికందే సమయంలో కురిసిన అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమావేశంలో మోహన్‌రెడ్డి, శంకర్, సుధాకర్, రామలింగం, నర్సింహ, యాదయ్య, రాములు, అంజయ్య, భిక్షపతి, వెంకటేష్, కృష్ణ పాల్గొన్నారు.

అంబరాన్నంటిన సద్దుల సంబరం

యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలతో పాటు చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం, రామన్నపేట, అడ్డగూడూరు, మోత్కూరు మండలాల్లోని ఆయా గ్రామాలు, పట్టణాల్లో సోమవారం సద్దుల బతుకమ్మను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి మహిళలంతా ఒక్కచోట చేరి ఆడిపాడారు. గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దగ్గర్లోని చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


యాదగిరిగుట్ట రూరల్: సైదాపురంలో బతుకమ్మ వేడుకలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య


అడ్డగూడూరు : బతుకమ్మ వేడుకలో పాల్గొన్న మహిళలు


మోత్కూరు : గౌరమ్మ ఆకారంలో పేర్చిన బతుకమ్మ


బీబీనగర్ : బతుకమ్మ వేడుకలో పాల్గొన్న మహిళలు


భూదాన్‌పోచంపల్లి : గాంధీనగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


చౌటుప్పల్ : బతుకమ్మ ఆడుతున్నమహిళలు


యాదగిరిగుట్ట : బతుకమ్మతో యువతి


తుర్కపల్లి: వాసాలమర్రిలో బతుకమ్మలను తీసుకొస్తున్న మహిళలు


ఆలేరు : సిల్కునగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


రాజాపేట : జాలలో బతుకమ్మను తీసుకుని వస్తున్న మహిళలు


వలిగొండ : గోల్నెపల్లిలో


యాదగిరిగుట్ట : బతుకమ్మను తీసుకువస్తున్న విప్ బీర్ల ఐలయ్య, కుటుంబ సభ్యులు


మోటకొండూర్‌లో..

బొమ్మలరామారం : నాగినేనిపల్లిలో..

యాదగిరిగుట్ట : శ్రీరాంనగర్‌లో..

సంస్థాన్ నారాయణపురంలో..


యాదగిరిగుట్ట: యాదగిరి కొండపై బతుకమ్మ ఆడుతున్న మహిళలు


ఆలేరురూరల్ : కొలనుపాకలో..


అడ్డగూడురులో..


తుర్కపల్లి : రుస్తాపూర్‌లో..


రామన్నపేట : పద్మశాలీ కాలనీలో ..


యాదగిరిగుట్ట రూరల్ : మల్లాపురంలో..


రామన్నపేట : బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న వైద్య ఉద్యోగులు


భువనగిరి : మెప్మా ఆధ్వర్యంలో..


భువనగిరి : బతుకమ్మలతో ఐద్వా సభ్యులు


రామన్నపేట : వెల్లంకి హనుమాన్‌నగర్‌లో..


రామన్నపేట : సదాశివాలయం వద్ద..


మోత్కూరు : బతుకమ్మ ఆడుతున్న మహిళలు

బీబీనగర్‌లో..

బతుకమ్మలను ఎత్తుకుని వస్తున్న యువతులు, చిన్నారులు, మహిళలు

సామాజిక సేవలో భాగస్వాములు కావాలి


జెండాకు వందనం చేస్తున్న విద్యార్థులు

భూదాన్‌పోచంపల్లి : విద్యార్థులు సామాజిక సేవలో భాగస్వాములు కావాలని ఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధికారి నర్సింహ గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని జలాల్‌పురం గ్రామంలో పోచంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్-1, 2 సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక శిబిరాన్ని సందర్శించారు. గ్రామంలో చేపట్టిన సేవా కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ శిబిరంలో నేర్చుకున్న విషయాలను సమాజ అభివృద్ధికి వినియోగించాలన్నారు. అనంతరం మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి పసుపుల మాట్లాడుతూ విద్యార్థులు సమాజానికి సేవ చేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నవీన్, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్లు జ్యోతి, దుర్గం సాయివర్ధన్, మాజీఉపసర్పంచ్ పాలకూర్ల ఆగయ్య, గోరంటి వినయ్‌రెడ్డి, గోరంటి ప్రదీప్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, నక్క శ్రీనివాస్‌రెడ్డి, రాజు, గుండ్ల మహేశ్, వంశీ పాల్గొన్నారు.

ప్రజలకు అండగా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు


ప్రసంగిస్తున్న సేవా ప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్

యాదగిరిగుట్ట: దేశానికి ఎప్పుడు ఏ ఆపద వచ్చినా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ముందుండి ప్రజలకు అండగా నిలుస్తున్నారని దక్షిణ మధ్య క్షేత్ర సేవా ప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్ అన్నారు. యాదగిరిగుట్టలో సోమవారం ఆర్ఎస్ఎస్ పథ సంచలన్, విజయదశమి ఉత్సవంలో భాగంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో రూట్ మార్చ్ నిర్వహించారు. అనంతరం లక్ష్మీనరసింహ గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ మురళీకృష్ణ, శాఖ స్వయం సేవకులు తదితరులున్నారు.

మాజీ మంత్రులను కలిసిన మదర్‌డెయిరీ డైరెక్టర్


మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్ రెడ్డితో మదర్‌డెయిరీ డైరెక్టర్ సందిల భాస్కర్ గౌడ్

రాజాపేట : ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లా మదర్‌డెయిరీ డైరెక్టర్‌గా రాజాపేట మండల కేంద్రానికి చెందిన సందిల భాస్కర్ గౌడ్ ఎన్నికయ్యారు. సోమవారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతారెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డితో కలిసి మాజీ మంత్రులు కేటీర్‌ను, తన్నీరు హరీష్‌రావు, గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డిలను కలిశారు. ఈ కార్యక్రమంలో మదర్‌డెయిరీ డైరెక్టర్లు అలివేలు రంగారెడ్డి, మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, నాయకులు గుంటి మధుసూదన్‌రెడ్డి, చితలపురి వెంకట్‌రాంరెడ్డి, కాకల్ల ఉపేందర్, పల్లె సంతోష్ గౌడ్, రామిండ్ల నరేందర్, ఎర్రగోకుల జశ్వంత్, డొంకెన మహేందర్ గౌడ్, గుర్రం నర్సింహులు, కొండం రాజు, ఉప్పలయ్య గౌడ్ పాల్గొన్నారు.

హమాలీలకు బోనస్, స్వీట్ బాక్సులు అందజేత

భువనగిరి : దసరా పండుగను పురస్కరించుకుని జిల్లాలోని పౌరసరఫరా సంస్థ గోదాములలో పనిచేస్తున్న 91 మంది హమాలీలు,ఐదుగురు స్వీపర్లకు సోమవారం జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి దసరా బోనస్, స్వీట్స్ బాక్స్‌లను అందజేశారు. హమాలీలకు ఒక్కొక్కరికి బోనస్ కింద రూ. 7500, రూ. 900 విలువ చేసే స్వీట్స్ బాక్సును అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ హరికృష్ణ, సిబ్బంది గణేష్, సిబ్బంది పాల్గొన్నారు.

దివీస్ సహకారం అభినందనీయం


వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామ్ రెడ్డి

చౌటుప్పల్ : మున్సిపాలిటీ అభివృద్ధికి దివీస్ పరిశ్రమ అందిస్తున్న సహకారం అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామ్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధి తాళ్లసింగారం మదిర కొత్తపేటలో దివీస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో దివీస్ పరిశ్రమ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్, మాజీ సర్పంచ్ సుర్వి నర్సింహ్మా, దివీస్ లైజాన్ ఆఫీసర్ బీకేకే.చౌదరి, గుత్త శ్రీధర్‌రెడ్డి, కొసునం రాంరెడ్డి, మారుపాక నర్సింహ్మా, బొంగు మల్లేష్, తొర్పునూరి శ్రీకాంత్, కృష్ణ, మారుపాక సత్తయ్య, జంగయ్య, స్వామి, వెంకటేష్ పాల్గొన్నారు.

చెరువు అలుగు పరిశీలన

రాజాపేట : మండలంలోని పాముకుంట చెరువు అలుగును సోమవారం ఐబీ డీఈ రూప్లానాయక్ పరిశీలించారు. పాముకుంట చెరువు అలుగునుంచి గోపాల్ చెరువులోకి నీరు వచ్చేవిధంగా పాముకుంట చెరువు అలుగుపై ఇసుక బస్తాలను ఏర్పాటు చేయించారు.

సరస్వతీ దేవి అవతారంలో అమ్మవారు


భూదాన్‌పోచంపల్లి : సరస్వతి పూజ నిర్వహిస్తున్న చిన్నారులు, భక్తులు


మోత్కూరు : సరస్వతి పూజలో పాల్గొన్న చిన్నారులు


గుండాల : పూజలు చేస్తున్న చిన్నారులు


ఆత్మకూరు(ఎం) : పల్లెర్లలో దుర్గామాత వద్ద పూజలు నిర్వహిస్తున్న భవానీ మాలధారులు


భూదాన్‌పోచంపల్లి : బీసీ కాలనీలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు


రామన్నపేట : నీర్నెములలో పూజలో పాల్గొన్న భక్తులు, భవానీలు


భూదాన్‌పోచంపల్లిలో..